www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 327 ISSUE : 327 | గురువారం, 23 ఏప్రిల్, 2026 THURSDAY, APRIL 23, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

• సీఎం రేవంత్ సంతాపం



2 లో..

## కాళేశ్వరం విషయంలో
# కెసిఆర్, హరీశ్‌కు ఊరట

• కేసీఆర్, హరీశ్‌లపై చర్యలు వద్దు! • ఎస్కే జోషి, స్మితాసభర్వాల్‌ల మీద కూడా.. కాళేశ్వరం కేసులో హైకోర్టు తీర్పు • జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా వీరిపై తదుపరి చర్యలొద్దంటూ సర్కార్‌కు ఆదేశాలు • విచారణ సందర్భంగా వాదనలు వినిపించే సంపూర్ణ అవకాశం పిటిషనర్లకు ల్పించాలి • వారికి అవసరమైన దస్త్రాలు, పత్రాలు ఇవ్వాలి • 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952'లోని సెక్షన్ 8 బీ దీనిని స్పష్టం చేస్తోంది • ఈ నిబంధనను కమిషన్ పాటించలేదు • కేసీఆర్, హరీశ్‌లకు పత్రాలను అందించినా కూడా తగు వ్యవధి ఇవ్వలేదు • హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు • కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమేనని స్పష్టీకరణ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అవకతవకలు, నిర్మాణపరంగా తలెత్తిన లోపాలు, అందుకు బాధ్యులను నిగ్గు తేల్చటానికి ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా.. కేసీఆర్, హరీశ్‌రావు తదుపరి చర్యలకు ఉపక్రమించరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కమిషన్ విచారణ సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని, తమ వాదనలు వినలేదని, కాబట్టి కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా కట్టడి చేయాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, సీఎంవో మాజీ కార్యదర్శి స్మితా సభర్వాల్ హైకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 6ను రద్దు చేయాలని కోరారు. వీటిపై బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952'లోని సెక్షన్ 3 ప్రకారం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఏకపక్షమో, చట్టవిరుద్ధమో కాదని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, పిటిషనర్లకు తమ వాదనలు వినిపించటానికి తగిన అవకాశం ఇవ్వటంలో కమిషన్ విఫలమైందని, కాబట్టి, పిటిషనర్ల మీద కమిషన్ రికార్డు చేసిన ఆరోపణలు అమలులో ఉండబోవని తెలిపింది. ఆ నివేదిక ఆధారంగా పిటిషనర్ల మీద చట్టప్రకారం చర్యలు తీసుకోవటానికి వీల్లేదని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తీర్పులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'పిటిషనర్లకు వ్యతిరేకంగా విచారణలో కమిషన్ సేకరించిన ఆధారాలను 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952' చట్టం సెక్షన్ 8 బీ ప్రకారం పిటిషనర్లకు అందజేయటమేగాక ఆ ఆరోపణలపై స్పందించటానికి వారికి తగిన సమయం ఇవ్వాలి. కానీ, ఆ అవకాశం వారికి ఇవ్వలేదు. అంతేకాదు వారి ప్రతిష్ఠను మసకబార్చేలా ఉన్న ప్రతికూల అంశాలను కమిషన్ రికార్డు చేసింది. వాటి మీద స్పందించటానికి కూడా వారికి అవకాశం ఇవ్వలేదు. ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం' అని మిగతా 2లో..



## కేసీఆర్, హరీశ్‌కు క్లీన్‌చిట్
# ఇవ్వలేదు

• ఘోష్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్థించింది.. • కమిషన్ నిగ్గు తేల్చిన అంశాలపైనా అభ్యంతరాల్లేవు • సీబీఐ విచారణకు హైకోర్టు తీర్పు అడ్డంకి కాదు: మంత్రి ఉత్తమ్ • సీబీఐ విచారణకు ముందుకు రండి: మంత్రి పొంగులేటి • ఆలస్యమైనా శిక్ష తప్పదు: మహేశ్ గౌడ్ • నివేదికను కోర్టు తప్పు పట్టలేదు: చామల

న్యూఢిల్లీ/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)గ్రీక్ 22:

జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోరాదని హైకోర్టు ఆదేశించిందని, ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యులైన కేసీఆర్, హరీశ్‌రావుకు క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విచారణ కమిషన్ నియామకాన్ని హైకోర్టు పూర్తిగా సమర్థించిందని, కమిషన్ నిగ్గు తేల్చిన అంశాలను కూడా తప్పుపట్టలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసులు ఇవ్వలేదనే కారణంగా వాళ్లపై కమిషన్ చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకోవద్దని హైకోర్టు తెలిపిందని, ఇది పూర్తిగా సాంకేతిక అంశమని తెలిపారు. ఈ తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాబోదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మానవ తప్పిదమని, దేశంలోనే అతిపెద్ద విధ్వంసమని, అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందన్నారు. దీనికి మిగతా 2లో..



## హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు

• టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

2 లో..

# హైకోర్టు తీర్పు సర్కారుకు చెంప పెట్టు!

• చిల్లర రాజకీయాలు మాని మేడిగడ్డకు మరమ్మతులు చేయండి • బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు • హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలకు ముగింపు • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవినీతిపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని, దాని ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టొద్దన్న హైకోర్టు తీర్పు రేవంత్‌రెడ్డి సర్కారుకు చెంపపెట్టు అని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ప్రాణాధారమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మాని మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మతులు చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయడం తగదని హెచ్చరించారు. అక్రమ కేసులతో లొంగదీసుకోవాలని చూస్తే భయపడేది లేదని స్పష్టంచేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వమే ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపి, జీవో కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలకు ఎలాంటి విలువ లేదని, ముందుగా గోదావరి- బనకచర్ల లింకుద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలని సూచించారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం గోపులాపూర్ పంచాయతీ పరిధిలోని ఎదుల్లావాడ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో హరీశ్‌రావు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు రాజకీయాలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

### హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలకు ముగింపు: కేటీఆర్

కాళేశ్వరం పథకంపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు హైకోర్టు తీర్పుతో ముగింపు లభించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం హైకోర్టు తీర్పు తర్వాత తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి, కేంద్రానికి సంబంధం లేకపోతే ఓటుకు నోటు కేసును సొలిసిటర్ జనరల్ ఎందుకు ముందుకు తీసుకువెళ్లడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఏనాటికైనా కాంగ్రెస్‌ను 15 కిలోమీటర్ల లోతులో బొందపెట్టి బీజేపీలో చేరడం ఖాయమని అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలపై కాంగ్రెస్ దుర్మార్గులే ఏదో కుట్రచేసి ఉంటారని, ఆ విషయం కూడా నిలకడగా తెలుస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు అడుగుతున్న ప్రతి డిమాండ్ న్యాయమైనదేనని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ నైతిక




మద్దతు తెలుపుతుందని కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పెద్దలకు మూటలు అందుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్‌చేసిన వ్యాఖ్యలు గల్లీలో కార్పొరేటర్ మాటల్లా ఉన్నాయ విమర్శించారు. ఆ మూటలను పట్టుకోవాల్సిన బాధ్యత కేంద్ర హోంమంత్రిది కాదా? అని ప్రశ్నించారు. అమృత్ పథకం నుంచి సింగరేణి వరకు ప్రతి విషయంలో కుంభకోణాలు జరుగుతుంటే కిషన్‌రెడ్డి మౌనంగా ఉంటూ కాంగ్రెస్ మంత్రులతో కలిసి తిరుగుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.



2 లో..

# పెట్టుబడులపై ఆరా

• వివిధ కంపెనీలతో కుదుర్చుకున్న ఎంవోయూలు వేగంగా అమల్లోకి రావాలి • అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి • పాతబస్తీ మెట్రోకు భూసేకరణ పూర్తిచేయండి • పెట్టుబడులపై జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

• రూ.17 కోట్ల మత్తు పదార్థాలు సీజ్

2 లో..

# ఆన్‌లైన్ గేమర్లకు అలర్ట్..

• ఆన్ లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు • కేంద్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)గ్రీక్ 22:

ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని క్రమబద్ధీకరించే లక్ష్యంతో రూపొందించిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025 నిబంధనలను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నిబంధనలు మే 1 నుండి అమలులోకి రానున్నాయి.








# ఆర్టీసీ సమ్మె.. తొలిరోజు ఉధృతం!

• డిపోలకే పరిమితమైన బస్సులు! • విధులు బహిష్కరించిన కార్మికులు • ఎక్కడికక్కడ బస్సులను అడ్డగిస్తూ నిరసనలు • ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు • ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారుల దోపిడీ • పలుచోట్ల బస్సుల్లో కండక్టర్లు లేక.. అందరికీ ఉచిత ప్రయాణం!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

ఆర్టీసీ సమ్మె తొలిరోజు ఉధృతంగా సాగింది. చాలా వరకు బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. కార్మికులు తెల్లవారుజామునే డిపోల వద్దకు చేరుకుని బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఐదుశాతం బస్సులు మాత్రమే రోడ్లపైకి వచ్చాయి. సమ్మె సంగతి తెలియక బస్టాండ్లకు వచ్చిన వేలాది మంది ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. పోలీసు బందోబస్తు మధ్య పలు బస్సులు నడిపినా అవి ఏమాత్రం చాలలేదు. కేవలం జిల్లా కేంద్రాలు,

# కాళేశ్వరం విషయంలో కెసిఆర్, హరీశ్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం పేర్కొంది. స్మితాసభర్వాల్ తన విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నారని, కాబట్టి, ఆమె మీద చర్యలు తీసుకోవచ్చని కమిషన్ పేర్కొందని గుర్తు చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టును నిర్మించటానికి వీలుగా.. నిపుణుల కమిటీ నివేదికను ఎస్‌కే జోషి కావాలని తొక్కిపెట్టారని, ఆయన మీద కూడా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ తన నివేదికలో తెలిపిన విషయాన్ని ప్రస్తావించింది. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయా పిటిషనర్ల ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయని, వాటి మీద వారికి స్పందించటానికి తగిన సమయం ఇవ్వాల్సిందని అభిప్రాయపడింది. 'వ్యక్తిగత ప్రతిష్ఠ జీవించే హక్కుతో సమానం అంటూ కిరణ్‌బేడీ-ఎల్‌కే అద్వానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంత కీలకమైన ఈ అంశంలో కాళేశ్వరం కమిషన్.. 1952 చట్టంలోని సెక్షన్ 8బీ ప్రకారం పిటిషనర్లకు నోటీసులు ఇచ్చి వారు స్పందించటానికి తగిన సమయం, ఆధారాలు ఇవ్వాలి. కానీ, అలా వ్యవహరించటంలో విఫలమైంది' అని హైకోర్టు ధర్మాసనం తెలిపింది. కేసీఆర్, హరీశ్‌రావులకు కమిషన్ సమన్లు జారీ చేసిన తర్వాత.. వారు తమ మీద ఉన్న ఆరోపణలకు సంబంధించిన పత్రాలను అందజేయాలని కోరారని, కమిషన్ వాటిని అందించినప్పటికీ.. చాలా తక్కువ సమయం ఇచ్చిందని ధర్మాసనం గుర్తు చేసింది. 'సమన్ల జారీ నేపథ్యంలో కేసీఆర్, హరీశ్ తమకు కొన్ని పత్రాలు అందజేయాలని 2025 జూన్ 6న కమిషన్‌ను కోరారు. వారికి అదే నెల 9న ఆ పత్రాలను అందించారు. హరీశ్‌ను 9న విచారణకు రావాలని అంతకుముందు కమిషన్ సమన్లు జారీ చేసింది. అంటే ఆయనను విచారణకు పిలిచిన రోజే పత్రాలను అందించారు. కేసీఆర్‌ను 11న విచారించారు. ఆయా పత్రాలను పరిశీలించి తమ వాదనలు రూపొందించుకోవటానికి తగు సమయం పిటిషనర్లకు ఇవ్వటంలో కమిషన్ విఫలమైంది' అని ధర్మాసనం ఆక్షేపించింది. వారికి కమిషన్ అందించిన పత్రాలు, ఆధారాలు అనేక పేజీలతో కూడినవని, వాటిని అంత తక్కువ సమయంలో పరిశీలించటం సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ విషయంలో ప్రభుత్వం చేసిన వాదనలు సహేతుకంగా లేవని తెలిపింది. కాబట్టే, కమిషన్ నివేదిక ఆధారంగా పిటిషనర్ల మీద చర్యలు తీసుకోవటానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది.

అదే సమయంలో 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952'లోని సెక్షన్ 3 ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఏకపక్షమో, చట్టవిరుద్ధమో కాదని తెలిపింది. ఈ విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం జరిగింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీలో 12 పిల్లర్లు కలిగిన ఏడో బ్లాకు కుంగింది. ఆ తర్వాత కొద్దిరోజులకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో భారీగా సీపేజీలు బయటపడ్డాయి. 2023 డిసెంబరు 7వ తేదీన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడింది. 2024 మార్చి 14వ తేదీన జీవోనెం.6 ద్వారా జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో.. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల్లో తలెత్తిన సమస్యలపై విచారణకు కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌తో సహా 115 మందిని విచారించి ప్రభుత్వానికి కమిషన్ నివేదిక అందించింది. బ్యారేజీల కుంగుబాటుకు, రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం కలగడానికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నిర్ణయాలే కారణమని కమిషన్ తన నివేదికలో వెల్లడించింది. ఒంటెద్దు పోకడతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారని, బ్యారేజీలు ఎక్కడ కట్టాలనే నిర్ణయంలో తీవ్ర తప్పిదాలు జరిగాయని తెలిపింది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక, మంత్రివర్గం ఉపసంఘం, హైపవర్ కమిటీ.. ఏదీ కూడా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల దగ్గర బ్యారేజీలు కట్టాలని సిఫార్సు చేయలేదని పేర్కొంది. కేసీఆర్‌పై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని కమిషన్ సిఫార్సు చేసింది. ఈ నివేదికను ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది. అనంతరం, ఈ కేసులో పలు ఏజెన్సీల పాత్ర ఉండటంతో దీనిపై సీబీఐ విచారణ కోరుతూ శాసనసభ తీర్మానం చేసింది.

### కేసీఆర్, హరీశ్‌కు క్లీన్‌చిట్ ఇవ్వలేదు

బాధ్యులైన వారిని ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తీర్పు కాపీ వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బ్యారేజీ దెబ్బతినడానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి కేసీఆర్ సొంత నిర్ణయాలే కారణమని, ఈ వ్యవహారంలో మరో సూత్రధారి హరీశ్ అని విమర్శించారు. కాగా, కాళేశ్వరంలో అవినీతే జరగలేదంటున్న బీఆర్ఎస్ నేతలు..నిజంగా నిర్దోషులైతే సీబీఐ విచారణకు ముందుకు రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయన్న భయంతోనే వెనుకడగు వేస్తున్నారని, బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని విమర్శించారు. మేడిగడ్డ కుంగిపోవడం, పంప్‌హౌసులు నీట మునగడం ప్రాజెక్టులో జరిగిన అవినీతికి నిదర్శనాలని పేర్కొన్నారు. నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకూ ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.

కాగా, కాళేశ్వరం అవినీతిపై పోరాటంలో రాజీపడే ప్రసక్తేలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో దోషులకు శిక్ష పడడం కాస్త ఆలస్యమవుతుందేమో గానీ.. శిక్ష పడక తప్పదని హెచ్చరించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేపట్టాలన్న డిమాండ్‌తో ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలిపారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్, హరీశ్‌రావు ప్రమేయం లేదని హైకోర్టు చెప్పలేదని, క్లీన్‌చిట్ ఇవ్వలేదని, బీఆర్ఎస్ ఎందుకు సంబరాలు చేసుకుంటుందో అర్థం కావడం లేదని అన్నారు. ఘోష్ నివేదికను హైకోర్టు తప్పు పట్టలేదని, విధానపరమైన లోపాలు ఉన్నాయనే చెప్పిందని గుర్తు చేశారు. ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పు పట్టకపోయినా.. బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోర్టు తీర్పు కాపీ వచ్చిన తర్వాత ఏవిధంగా ముందుకు వెళ్లాలన్నదానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సరిగ్గా ఈ సమయంలోనే ఢిల్లీకి వెళ్లిన హరీశ్.. కాళేశ్వరం విషయంలో మంతనాలు ఏమైనా చేశారా? అని అనుమానాలు వ్యక్తం చేశారు. కాళేశ్వరం వ్యవహారంలో కేసీఆర్‌కు సంబంధం లేదని కోర్టు చెప్పిందా? అని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరంలో అవినీతే జరగలేదన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బయటపడకుండా కేంద్రంలోని బీజేపీ రక్షణ కల్పిస్తోందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం విషయంలో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ అన్నారు. కోర్టు తీర్పు అనుకూలంగా రాలేదని, తాత్కాలికంగా చర్యలు తీసుకోవద్దనే అందులో ఉందని ప్రభుత్వవిప్ అద్దంకి దయాకర్ అన్నారు. బీజేపీతో కలిసిపోతే.. చేసిన తప్పులు మాఫీ అవుతాయని హరీశ్ భావిస్తున్నాడని విమర్శించారు. కానీ, తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం అవినీతిలో ప్రధాన ముద్దాయి హరీశేనని, ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని చనగాని దయాకర్ సూచించారు.

### హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు

న్యూఢిల్లీ: కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని లిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఆర్టీసీ సమ్మె తొలిరోజు ఉధృతం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన పట్టణాల మధ్య మాత్రమే బస్సులు తిరిగాయి. ఎండల తీవ్రత, గ్రామాలకు బస్సులు లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కండక్టర్లు కూడా సమ్మెలో ఉండటంతో హైదరాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అన్ని బస్సుల్లో ప్రయాణికులను ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చారు. మరోవైపు మంచిర్యాలతోపాటు పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు ఆధార్‌కార్డు చూపించిన మహిళల నుంచి బలవంతంగా చార్జీలు వసూలు చేశారు. ఇవ్వబోమన్న మహిళలను బస్సుల నుంచి కిందికి దింపేశారు. ప్రయాణ మార్గంలో వివిధ స్టేజీల వద్ద మహిళా ప్రయాణికులు ఉన్న చోట బస్సులు ఆపకుండానే వెళ్లిపోయారు. మరోవైపు ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న చాలా మంది ప్రైవేటు వాహనదారులు ఏకంగా రెండింతల వరకు చార్జీలు వసూలు చేశారు. నేరుగా బస్టాండ్లలోకి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకున్నారు. హైదరాబాద్‌తోపాటు జిల్లా కేంద్రాల్లో ఆటోవాలాలు గతంలో పది, ఇరవై రూపాయలు తీసుకునే దూరానికి కూడా.. రూ.30 నుంచి రూ.50 వరకు తీసుకున్నారు. కరీంనగర్ నుంచి వరంగల్‌కు వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు కరీంనగర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి.

### నేడు మహాధర్నాకు జేఏసీ పిలుపు

తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని, సకల జనుల సమ్మె తరహాలో పోరుబాట పడతామని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. సమ్మె రెండో రోజు గురువారం మహాధర్నాకు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాప్ ల్లో ఆందోళనలు చేపట్టాలని కార్మికులకు సూచించింది. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తమ డిమాండ్లను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని జేఏసీ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఇప్పుడు సమస్యలను పరిష్కరించలేమని చేతులెత్తేయడంతోనే సమ్మె చేపట్టామని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2021 వేతన సవరణ తగ్గకుండా అమలు, కార్మిక సంఘాలను అనుమతించి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణతోపాటు ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

### ప్రత్యామ్నాయ చర్యలపై సర్కారు దృష్టి

సమ్మె కొనసాగితే.. సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాయి. ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీ కోసం గతంలో పోలీస్ నియామక బోర్డు ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. అప్పుడు దరఖాస్తు చేసుకుని ఎంపిక కానివారిని పిలిచి.. తాత్కాలిక డ్రైవర్లుగా నియమించి బస్సులు నడపాలనే ప్రతిపాదన వచ్చినట్టు తెలిసింది. ఇలా 2 వేల మంది వరకు తాత్కాలిక డ్రైవర్లను తీసుకుని, పోలీసు బందోబస్తుతో బస్సులు నడపాలని భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఇక జిల్లాల్లో డిపోల వారీగా కూడా తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్లను నియమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రోజుకు డ్రైవర్‌కు రూ.1,000, కండక్టర్‌కు రూ.8,00 ఇస్తామని డిపో మేనేజర్లు ప్రకటనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్‌డిపోల ముందు ఆర్టీసీ కార్మికులు బుధవారం తెల్లవారుజాము నుంచే ఆందోళనలు చేపట్టారు.

# ఏసీబీ వలలో కోర్టు సిబ్బంది

జయశంకర్ భూపాలపల్లి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో ముగ్గురు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. కోర్టులో ఒక సర్టిఫికెట్ కాపీ మీద ముద్ర వేసేందుకు మూడు వారాలు తిప్పించారు. ఒకరి మీద ఒకరు చెప్పుకున్నారు. చివరకు ఐదు వేలు ఇస్తే ముద్ర వేస్తామన్నారు. విసిగిపోయిన బాధితులు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కాగా ప్లాన్ చేసి ఏసీబీ వీళ్లను అరెస్ట్ చేసింది. ఏసీబీ అధికారులను చూడటంతోనే ఇద్దరు మహిళా ఉద్యోగులు భోరున ఏడుస్తూ కుర్చీలో కూలబడి పోయారు. ఇద్దరు మహిళా ఉద్యోగులను, మరో ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసింది.

# పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది

- అమరులను స్మరించుకున్న సీఎం రేవంత్

జయశంకర్ భూపాలపల్లి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

పహల్గామ్ లాంటి దారుణమైన ఉగ్రవాద దాడులు దేశ ఐక్యతను దెబ్బతీయలేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పహల్గామ్లో ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా, ఆ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరులను స్మరించుకున్నారు. వారి త్యాగం ఎప్పటికీ మర్చిపోలేని రుణంగా హృదయాల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. హేయమైన ఇలాంటి కుట్రలు ఎన్నటికీ సఫలం కావని, వాటిని తిప్పికొట్టడంలో దేశం మరింత దృఢంగా, ఐక్యంగా నిలబడి ధైర్యంగా ఎదుర్కొనేందుకు ప్రతి పౌరుడు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.






# పెట్టుబడులపై ఆరా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:



వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకు న్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) వేగంగా అమల్లోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే భూముల కేటాయింపుతో పాటు ఇతర అనుమతులు పొందిన కంపెనీలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తో పాటు ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూల పురోగతిపై ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీతోపాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు కేటాయించిన భూములు, అక్కడి మార్కెట్ ధరలు... కంపెనీలు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్న మొత్తాన్ని అధికారులు సీఎంకు వివరిం చారు. ప్రభుత్వ విధానం ప్రకారం.. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల్లో సంస్థలకు భూములు కేటాయించాలని సీఎం సూచించారు. పెట్టుబడుల కోసం అనుమతులు వేగంగా ఇవ్వాలని, కంపెనీలు పనులు త్వరగా ప్రారం భించేలా చూడాలని ఆదేశించారు. ఎంవోయూలు కుదు ర్చుకున్న కంపెనీలకు కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. డాటా సెంటర్లకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నందున.. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సీఎం సూచించారు. మల్టీనేషనల్, మార్కెట్‌లోపేరు ప్రతిష్టలున్న కంపెనీలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి.. ఆయా సంస్థలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. వేగంగా ఎదుగుతున్న కంపెనీలు, భవిష్యత్‌లో మంచి ప్రతిభ కన బరుస్తాయనుకునే వాటికి రెండో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మిగతా కంపెనీలను మూడో ప్రాధాన్యంగా ఎంచుకొని వాటి పెట్టుబడులు పట్టాలెక్కేలా ప్రేరణ కల్పించాలని కోరారు. పెట్టుబడుల సాధనకు రాష్ట్రాల మధ్య ఉన్న పోటీతత్వాన్ని అధికారులు గుర్తించాని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో కార్యాలయం పనులు త్వరగా పూర్తిచేసి అక్కడే ఎంవోయూల అమలు, పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన కంపెనీల ప్రతినిధులతో చర్చించి, వాటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పుడెప్పుడు ఏయే ఎంవోయూలు కుదుర్చుకున్నాం? అవి ఏ స్థితిలో ఉన్నాయి? అమలుకు ఉన్న ఆటంకాలేంటి? వాటి పెట్టుబడి ఎంత? అవి కల్పించే ఉద్యోగాలెన్ని?.. ఇలా ప్రతి అంశం సీఎంవో, ఆయా శాఖల మంత్రులు తెలుసుకునేలా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దానిలో రియల్ టైం అప్‌డేట్ ఉండాలని తెలిపారు. సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టైర్ 2, టైర్ 3 సిటీల్లో ఏర్పాటు చేసిన ఐటీ టవర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

### పాతబస్తీ మెట్రోకు భూసేకరణ పూర్తిచేయండి

హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు పనులకు సంబంధించి మిగిలిన భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైలు పనులపై సమీక్ష సందర్భంగా రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలని స్పష్టంచేశారు. రెండో దశ మెట్రో అనుమతులు, బహదూర్‌గూడ వద్ద హైస్పీడ్ కారిడార్ వరకు మెట్రో విస్తరణ అంశాలపైనా చర్చించారు.

# మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కరరావు గత ఆరు నెలలుగా అనారోగ్య సమ స్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. 20 రోజులుగా ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్న నాదెండ్ల.. ఆరోగ్యం మరింత క్షీణిం చడంతో కన్నుమూశారు.

### 1978లో ఎమ్మెల్యేగా..

నాదెండ్ల భాస్కరరావు 1935 జూన్ 23న గుంటూరులో జన్మిం చారు. 1978లో విజయవాడ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983లో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. చెన్నా రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు.1984 ఆగష్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకూ కేవలం 31 రోజుల పాటు ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్ర చరిత్రలో అత్యల్పకాలం పదవిలో ఉన్న సీఎంగా నాదెండ్ల నిలిచారు.

### 1998లో ఖమ్మం నుంచి ఎంపీగా..

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాదెండ్ల 1989లో తెనాలి నుంచి పోటీ చేసి అన్నాబత్తుని సత్యనారాయణపై ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 1998లో ఖమ్మం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. నాదెండ్ల భాస్కర రావు మృతిపట్ల పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రేపు(గురు వారం) సాయంత్రం 4 గంటలకు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు జరగనున్నాయి.

### సీఎం రేవంత్ సంతాపం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శాసనసభ్యుడిగా, మంత్రిగా, ఎంపీగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో వారి అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ దుఃఖ సమయంలో నాదెండ్ల కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని, భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మరణంపట్ల ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:

హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల కట్టడిపై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో జరిపిన మెరుపు దాడిలో భారీ డ్రగ్ రాకెట్ గుట్టురట్టయింది. మౌలాలి పారిశ్రామిక వాడ కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమ దందాను అధికారులు ఛేదించి, కోట్ల రూపాయల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం మౌలాలిలోని ఓ కెమికల్ యూనిట్‌పై ఎన్‌సీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన, తయారు చేస్తున్న భారీ డ్రగ్ మెటీరియల్ బయటపడింది. రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో దాచి ఉంచిన 69.600 కిలోల అల్ప్రజోలామ్, ఎఫెడ్రిన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వీటి విలువ సుమారు రూ.17.40 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. డ్రగ్స్ తయారీకి ఉపయోగించే రసాయనాలను, ముడి పదార్థాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ తయారీ కేంద్రంతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను ఎన్‌సీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో కీలక పాత్రధారులు ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీలో నైపుణ్యం కలిగిన వ్యక్తితో పాటు ముడి పదార్థాలను చేరవేసే వ్యక్తితో పాటు తయారైన డ్రగ్స్‌ను వివిధ ప్రాంతాలకు తరలించే వ్యక్తి కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఎన్‌సీబీ విచారణలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వేసవి కాలంలో తెలంగాణలో కల్లుకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ సమయాన్ని ఆసరాగా చేసుకుని, కల్లులో కలిపి విక్రయించేందుకు ఈ అల్ప్రజోలామ్‌ను భారీగా తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. నిందితులపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఈ రాకెట్ వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ సరఫరా చేస్తున్నారు? అనే కోణంలో ఎన్‌సీబీ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. భాగ్యనగర నడిబొడ్డున పారిశ్రామిక యూనిట్ల ముసుగులో జరుగుతున్న ఇలాంటి ప్రమాదకర కార్యకలాపాలపై నిఘా పెంచామని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో కల్లు కల్తీని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ఒక కీలక ముందడుగు అని చెప్పుకొచ్చారు. అక్రమ మత్తు పదార్థాల తయారీ, సరఫరా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి సమాచారం తెలిస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఎన్‌సీబీ అధికారులు సూచించారు.

# ఆన్‌లైన్ గేమర్లకు అలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

ఆన్‌లైన్ సోషల్ గేమ్స్ ఆడేవారు లేదా నిర్వహించేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవడాన్ని ప్రభుత్వం స్వచ్ఛందంగా ఉంచింది. అంటే ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ముందస్తు అనుమతి లేకుండానే ఈ గేమ్‌లు నడపవచ్చని పేర్కొంది. అయితే, ఏదైనా గేమ్‌ను సమీక్షించే అధికారం అథారిటీకి ఉంటుంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆన్ లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆన్ లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా పేరుతో ఆరుగురు అధికారులతో అథారిటీని ఏర్పాటు చేస్తూ ఇవాళ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ గెజిట్ విడుదల చేసింది. ఈ అథారిటీకి చైర్మన్ గా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ అదనపు కార్యదర్శి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా హోంశాఖ సంయుక్త కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి, సమాచార, ప్రసార శాఖ సంయుక్త కార్యదర్శి, యువజన, క్రీడల మంత్రిత్వ సంయుక్త కార్యదర్శి, న్యాయశాఖ సంయుక్త కార్యదర్శిలను నియమించింది.

# తెలంగాణలో సీనియర్ ఐపీఎస్‌లకు డీజీ హోదా

హైద్రాబాద్, (వార్త వేదిక సూర్య)గ్రిక్ 22:

తెలంగాణలో పనిచేస్తున్న ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డీజీ హోదా కల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఒక ప్రకటనను విడుదల చేశారు. 1995 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన మహేశ్ భగవత్, స్వాతిలక్రా, వీవీ శ్రీనివాసరావు,1996 బ్యాచ్‌కు చెందిన చారుసిన్హా, అనిల్‌కుమార్, సజ్జనార్‌కు డైరెక్టర్ జనరల్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సంచిక: 327 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ గురువారం, ఏప్రిల్ 23, 2026



## పసుపుల సందీప్ ముదిరాజ్ నేతృత్వంలో దిష్టిబొమ్మ దహనం

**- ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్**

**- ప్రధానికి ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందే**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ) :
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రధానిపై అసహ్యకరమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శన మని మండిపడ్డారు. సందీప్ ముదిరాజ్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఖర్గే వెంటనే దేశ ప్రజలకు, ప్రధానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, నారాయణఖేడ్ జిల్లా ఇన్‌చార్జ్ బాల్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని సందీప్ ముదిరాజ్ చేపట్టిన ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులకు 'ధర్మారెడ్డి' వినతి

**వారంలోగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం: మున్సిపల్ అధికారుల హామీ**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ బుధవారం నాయకులు మున్సిపల్ అధికారులను ఆశ్రయించారు. రాజేంద్ర నగర్ అధ్యక్షులు పి. ధర్మారెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం అత్తాపూర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పర్‌పల్లి, ఎర్రబోడ, గగన్‌పహాడ్ గ్రామాల్లోని శ్మశానవాటికల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, కొద్దిరోజుల క్రితమే మంజూరైన రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. నాయకుల విజ్ఞప్తిపై ఈఈ సానుకూలంగా స్పందించారు. టెండర్ ప్రక్రియలో ఉన్న అడ్డంకులను తొలగించి, వారం రోజుల్లోగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోల యాదయ్య, దుర్గేష్, గిరి బాబు, నగేష్, ఉదయ్ గౌడ్, గౌతమ్, విజయ్, రవి, హనుమాన్, ఈశ్వరయ్య, అజయ్, శ్రీనివాస్, లక్కీ, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఘనంగా మాజీ మంత్రి 24వ వర్ధంతి వేడుకలు**

**గండిపేట చౌరస్తాలో విగ్రహానికి నివాళు లర్పించిన నేతలు**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ) :



నార్సింగి సర్కిల్ పరిధిలోని గండిపేట్ చౌరస్తాలో బుధవారం మాజీ మంత్రి స్వర్గీయ పి. ఇంద్రారెడ్డి 24వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల పెన్నిధిగా, నిజమైన ప్రజా నాయకుడిగా ఇంద్రారెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఆయన పని చేసిన తీరు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చూపిన నిరంతర తపన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నివాళు లర్పించిన వారిలో రాజేంద్రనగర్ మైనారిటీ అధ్యక్షుడు ముక్తార్, గండిపేట్ మాజీ సర్పంచ్ ప్రశాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్, గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, రవి యాదవ్, వెంకటేష్, గణేష్ రెడ్డి, మల్లేష్, చిరంజీవి, నరసింహ, విష్ణువర్ధన్, మహమూద్ భాయ్, యాదగిరి, లక్ష్మి, జెసిమ, మహిళా అధ్యక్షురాలు ఆసిన్, విష్ణు, రాజు, రాజేష్, సాయి, సంతోష్, విక్రమ్, శ్రీమన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి



**మణికొండలో స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డికి నివాళులర్పించిన సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య ) :
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మ శాంతికై నాయకులతో కలిసి ఒక నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఇంద్రారెడ్డి చెరగని ముద్ర వేశారని, పేదల సంక్షేమం కోసం ఆయన నిరంతరం తపించేవారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవలో ఆయన చూపిన బాట మనందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం



శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, జైరామ్, షేక్ ఆరిఫ్ మొహమ్మద్, సుమనళిని, బాబు రావు, శ్రీనివాస్, శివ, తిరుపతి, నూకల మంజు, శ్యామలేట్ రేఖ, శ్రీను మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీపై ఖర్గే అనుచిత వ్యాఖ్యలు

**భగ్గుమన్న బిజెపి శ్రేణులు**

**కట్టేదాన్ సర్కిల్‌లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం**

**ప్రజాప్రతినిధులు బాధ్యతగా మాట్లాడాలని సురెడ్డి వినయ్ రెడ్డి డిమాండ్**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ) :
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి మైలార్దేవ్‌పల్లి డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన జ్వాలలు మిన్నంటాయి. కాటేదాన్ సర్కిల్ వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా బిజెపి మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్న భారత ప్రధానిపై ఖర్గే చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. రాజకీయంగా విమర్శలు చేయడం వేరని, కానీ వ్యక్తిగత దూషణలకు దిగడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, తక్షణమే ఖర్గే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఐటీ ఇంచార్జ్ వెంకట్రమణ గుప్తా, నాయకులు రావులు భాస్కర్, బొమ్మ రాజు నర్సింహా, నవర మురళీధర్ రెడ్డి, వై నర్సు రెడ్డి, గూడూరి అంజి, కొండాల్, జే ప్రేమ్ గణేష్, వేణు, శ్రీనివాస్ మరియు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు మణికొండ బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు



**- కమిటీల పేరుతో కాలయాపన వద్దు.. ఆర్టీసీ హామీలను వెంటనే అమలు చేయండి!**

**- రెండేళ్లు గడిచినా అడుగు ముందుకు పడలేదు: ఆర్టీసీ విలీనంపై బీఆర్ఎస్ విమర్శలు**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేపట్టిన సమ్మెకు మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బుధవారం మణికొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శిం చారు. కార్పొరేషన్‌ను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందిస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన వాగ్దానాలు రెండున్నర ఏళ్లు గడిచినా అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు.

మార్చి 13నే సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ, నిన్నటి వరకు లేబర్ కమిషనర్ గానీ, ప్రభుత్వం గానీ చర్చలు ప్రారంభించకపోవడం కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఇప్పుడు కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికాదని, గండిపేట ప్రాంతంలోని ఆర్టీసీ ఉద్యోగులందరికీ మణికొండ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. డిమాండ్లు : కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే అందజేయాలి. డ్రైవర్లు, కండక్టర్ల నియామ కాలు చేపట్టి, సంస్థ ప్రైవేటీకరణను ఆపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, జైరామ్, షేక్ ఆరిఫ్ మొహమ్మద్, సుమనళిని, బాబు రావు, శ్రీనివాస్, శివ, తిరుపతి, నూకల మంజు, శ్యామలేట్ రేఖ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆరాంఘర్ జంక్షన్‌లో యాచకుల సర్వే: 8 మంది షెల్టర్ హోంకు తరలింపు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య )
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ జంక్షన్ వద్ద బుధవారం 'ప్రజా పాలన పురోగతి ప్రణాళిక'లో భాగంగా యాచకులు మరియు నిరాశ్రయుల గుర్తింపు సర్వేను నిర్వహిం చారు. గ్రేస్ ఎన్జీఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా పాల్గొన్నారు. జంక్షన్ పరిసరాల్లో ఉన్న యాచకులను మరియు నిరాశ్రయులను గుర్తించిన అధికారులు, అందులో ఎనిమిది మందిని తక్షణమే ప్రభుత్వ షెల్టర్ హోంకు తరలించారు. మిగిలిన వారి వివరాలను సేకరించి, వారిని తమ స్వస్థలాలకుపంపించేందుకుఅవసరమైన చర్యలు చేపట్టారు. నిరాశ్రయుల సంక్షేమం మరియు యాచకత్వ నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు అధికారులు తెలిపారు. పోలీసు విభాగం మరియు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జరిగిన ఈ సర్వే పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ప్రెసిడెంట్ సదలక్ష్మి, డీఓ స్వాతి, సీఓ లక్ష్మణ్, స్థానిక ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ సీఐలు, కేర్ టేకర్ వెంకటేష్ మరియు యూసీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధరిత్రి రక్షణ బాధ్యత అందరిది

గట్టుప్పల.ఏప్రిల్22.వార్త వేదిక సూర్య:



ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మునుగోడు రేంజ్ నల్గొండ డివిజన్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి సుచరిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూమి మన జీవనాధారం అని,ప్రకృతి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అడవుల పరిరక్షణ, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటాలని, చెట్లను నాటితేనే ప్రకృతి మనని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారి చందన,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యాదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి షఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్**

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్తలు వేదిక సూర్య ):-



ప్రతి ఒక్కరూ పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు బుధవారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లినీ బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు .ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





## సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య):-
దేవరకొండ పట్టణంలో తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె చేస్తున్న సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్ లను పునరుద్ధరిస్తామని, 2021 నుండి 2025 వేతన సవరణ, అవుట్సోర్సింగ్ ,కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ,ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి నడిపిస్తామని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే చెల్లిస్తామని ,పెంచిన పనిభారాలను తగ్గించాలని, తక్షణమే ఈ డిమాండ్లను ఆర్టీసీ యాజమాన్యం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యలు సాధించేవరకు ఉద్యమాలు చేస్తామని ఉద్యమాల ద్వారానే సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, డాక్టర్ భాషా చౌహన్, పున్న వెంకటేష్ నేత, పెరికేటి శ్రీనివాస్ చారి ,భీమగోని శివ గౌడ్ తెలంగాణ ఆర్టీసీ జెఏసి చైర్మన్ ఇరగ దండ్ల శీను వైస్ చైర్మన్ ఓరుగంటి రమేష్ గౌడ్ కోశాధికారి నరహరి కార్మికులు పాల్గొన్నారు



## జేమ్లా నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య):-
దేవరకొండ మండలం సూర్య తండా గ్రామపంచాయతీ మాన్య బావోజి తండా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త నిన్న చనిపోయిన విషయం తెలుసుకొని వారి స్వగ్రామానికి వచ్చి నేనావత్ జేమ్లా నాయక్ గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేమ్లా నాయక్ ఈరోజు మన మధ్య లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి మరియు గ్రామానికి తీరని లోటని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్య తండా సర్పంచ్ నేనావత్ కవిత - లచ్చిరాం, ఉపసర్పంచ్ కొర్ర రవీందర్, మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ, వార్డు మెంబర్లు దాస్య, జైపాల్, రాము మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై ఎమ్మెల్యే సమీక్ష

నల్గొండ టౌన్ ఏప్రిల్ 22 (వార్తా వేదిక సూర్య)
ఈ రోజు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి మండలాల రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశాన్నిప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:-

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ధాన్యం తూకం, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు సమయానికి డబ్బులు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

## మంచినీటి సమస్య రాకుండా పరిష్కరిస్తాం -సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి పట్టణం అంబేద్కర్ నగర్ లో మంచినీటి సౌకర్యానికి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం వార్డ్ మెంబర్ పర్వతం కొండల్ సర్పంచ్ దృష్టికి తీసుకురాగా సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి ఈరోజు 13వ వార్డు అంబేద్కర్ నగర్ మార్నింగ్ వాక్ లో భాగంగా పర్యటించడం జరిగింది. తాగునీటికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని కొండమల్లేపల్లి ప్రజలకు తాగునీటి సమస్య ఉండకూడదని తెలియజేశారు. ఈ మార్నింగ్ వాక్ లో కాలనీవాసులు , సంజీవ, హామీనుల్లా,బన్నీ తదితరులు పాల్గొన్నారు

# ధరిత్రి, ప్రకృతిని కాపాడండి



## నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్



నల్గొండ టౌన్ ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య)
నల్గొండ : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారణంగా దరిత్రితోపాటు, ప్రకృతి పెను విపత్తును ఎదుర్కొంటున్నదని, దీనిని దృష్టి లో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషే ధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృ భూమి" దినోత్సవాన్ని పురస్కరిం చు కొని బుధవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభి వృ ద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేం ద్రీయ విద్యాలయ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ని ర్వ హించిన సైకిల్ ర్యాలీని కేంద్రీయ విద్యాలయ వద్ద ఆయన జండా ఊపి ప్రారంభించారు.

అనంతరం విద్యార్థులు, మీడియా ను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ ల్ల ప్రపంచం పెను ప్రమాదంలో చి క్కుకుందని, దీనివల్ల వాతావరణ, జల, భూ మి కాలుష్యాలు ఏర్పడుతున్నాయని అన్నారు. మానవ త ప్పిదాలు, వివాదాల వల్ల మనుషులతో పాటు, జంతుజాలా నికి కూ డా ప్రమాదం ఏర్పడిందన్నారు.

ప్లాస్టిక్ వినియోగం అనంతరం డీ కంపోస్టు చేయకపోవడం వల్ల ఇది భూమితోపాటు, ప్రకృతిని నాశనం చేస్తున్నదని, దీ ని నుండి బయట పడేందుకు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తు న మొక్కలు నాటి దరిత్రిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని అ న్నారు. మొక్కలు నాటి సంరక్షించడంతోపాటు, ప్లాస్టిక్ వాడకాన్ని త గ్గించడం, ఒక వేళవాడినట్లైతే తిరి గి దానిని వినియోగించడం, రీసైకి ల్, చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలని, ఈ నినాదం ప్రతి గృ హానికి వెళ్లే లా చూ డాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందని, అప్పుడే మనం భూమిని, ప్రకృతిని కాపాడ గలుగుతామని అన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ప్రతి ఒక్కరూ బయటికి, లేదా మార్కెట్ కు వెళ్లేటప్పుడు త ప్పనిసరిగా కాటన్ చేతి సంచులు వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కు బదులు స్టీల్ లేదా మట్టి బాటి ల్స్ వాడడం, ప్లాస్టిక్ మెటీరి యల్ వాడకుండా చూడాలని, ఈ విష యంపై అన్ని చోట్ల అవగాహన క ల్పించాలని తెలిపారు.

రాష్ట్ర ప్ర భుత్వం అ త్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణా ళికలో భాగంగా అన్నిచోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రకృతిని కా పాడే అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిం చాలన్నారు.

అంత ర్జాతీయ మాతృభూమి దినోత్స వం" సందర్భంగా ప్రతి ఒక్కరు భూ మి కి ప్రతిరూపమైన అమ్మ ను గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపా డుకునే ప్రయత్నం చేయాలని, అప్పుడే మనం అనుకున్న అందమైన జీవితాన్ని గడపగలుగుతామన్నారు.

డి ఎఫ్ ఓ రాజశేఖర్, జిల్లా యువ జన ,క్రీడల అభివృద్ధి శా ఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసు లు, జిల్లా సైన్స్ అధికారి తదితరులు ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నా రు.

ఈ సందర్భంగా ర్యాలీకి హాజ రైన వారందరి చేత "అంతర్జాతీయ మాతృభూమి దినోత్స వ" ప్రతిజ్ఞను చేయించారు.

అంతేకాక అంతర్జాతీయ మా తృభూమి దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను ఆవి ష్కరించారు.

అనంతరం జిల్లా కలె క్టర్ అధికారులు విద్యా ర్థులతో కలి సి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు.

## ఆకాల వర్షంతో వరి పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్తా వేదిక సూర్య):-





అకాల వర్షంతో వరి పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో అకాల వర్షంతో వరి పంట ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు అందించాలని ఆయన కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రైతులకు బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మె న్యాయబద్ధమైనది

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):-



తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన సిపిఐ ఏఐటీయూసీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు దేవరకొండ పట్టణంలో ఆర్టీసీ డిపో వద్ద సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఎండి మైనొద్దీన్,సిపిఐ పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు మాట్లాడటం జరిగింది

ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు మొగిల్లా వెంగలయ్య,అలామోని మల్లయ్య, కందుకూరి శ్రీను,ఎండి వాహబ్,దోమల వెంకటయ్య,వి వీరయ్య,పి కృష్ణయ్య,ఎం మల్లయ్య, వినయ్ ఆర్టీసీ జేఏసీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైనదే

### గ్రామపంచాయతీ అకౌంటు నుండి డెబిట్ అయిన 17 లక్షల 55 వేల 924 రూపాయల చెక్కు

### టెక్నికల్ సమస్యతో కార్మికులకు అందని జీతాలు

### పంచాయతీ కార్మికులకు ప్రతినెలా జీతాలు చెల్లిస్తామని హామీ

### కొండమల్లేపల్లి సర్పంచ్ యుగంధర్ రెడ్డి



దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):-
కొండ మల్లేపల్లి గ్రామపంచాయతీ కార్మికులు తమ మూడు నెలల జీతం కోసం చేస్తున్న సమ్మె న్యాయమైనదేనని, గ్రామపంచాయతీ అకౌంట్ నుండి కార్మికుల మూడు నెలల జీతం కోసం జారీ చేసిన 17,55,924 చెక్కు డెబిట్ అయిందని, కార్మికులకు డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు రావలసిన మూడు నెలల జీతాలు టెక్నికల్ సమస్యతో అందలేదని కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్ లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని కాగా నూతనంగా ఏర్పడిన పాలకవర్గం ప్రమాణస్వీకారం తర్వాత ప్రభుత్వం సూచించినట్లుగా జనరల్ ఫండ్స్ నుంచే జీతాలు చెల్లించాలని చేసిన సూచన మేరకు డిసెంబర్ జనవరి ఫిబ్రవరి మూడు నెలలకు గాను గ్రామపంచాయతీ అకౌంటు నుండి 15 లక్షల 55వేల చెక్కు జారీ చేయగా అమౌంటు డెబిట్ అయిందని ప్రభుత్వం అప్రూవల్ చేయగానే పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతం వారి ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత మార్చి నెల జీతం వెంటనే అందించామని గుర్తు చేస్తూ ఇకపై ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు కార్మికుల ఖాతాలో జమ చేసే విధంగా చూస్తామని హామీ ఇస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైనదే అయినప్పటికీ టెక్నికల్ సమస్య కారణంగా నిలిచినందున పరిస్థితిని అర్థం చేసుకొని పంచాయతీ కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరాలని, వారి పెండింగ్ లో ఉన్న జీతాలు వారి ఖాతాలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# మైనారిటీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 22 (వార్తా వేదిక సూర్య )

బుధవారం నల్గొండ పట్టణం రాంనగర్‌లోని పాత మోనా కాలేజీ ప్రాంగణంలో ఉన్న మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ పాఠశాలలో జరుగుతున్న రోజువారీ కార్యక్రమాలు, విద్యార్థినులకు అందుతున్న వసతులను స్వయంగా పరిశీలించారు.

పాఠశాల భవనం అంతటా పరిశీలించిన కలెక్టర్, కొన్ని చిన్నపాటి మరమ్మతుల అవసరాన్ని గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

డైనింగ్ హాల్ ,స్టోర్ రూమ్, వంటగది లో కూరగాయలను పరిశీలించారు. కిచెన్ చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు . వేసవి సెలవుల సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాల మూసే సమయంలో ఎక్స్పైరి డేట్ అయిపోయిన వంట సరుకులు తీసేయాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభం లోపు మైనర్, మేజర్ రిపేర్ల ను చేయించుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు.

సివిల్ సర్వీసెస్ సాధించాలనే ఆశయంతో ఉన్న విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ మరియు పుస్తకాలను జిల్లా యంత్రాంగం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థినులు తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ చెప్పారు.సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, వకృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, మైనారిటీ రెసిడెన్షియల్ ఆర్‌సిఓ శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ షాహీన్ షేక్, ఉపాధ్యాయులు ,విద్యార్థినులు పాల్గొన్నారు.



## భార్యను తీవ్ర మానసిక వేధింపులకు గురిచేసి ఆమె ఆత్మ హత్యకు కారణమైన భర్త అరెస్టు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 22 (వార్తా వేదిక సూర్య )

మునుగోడు మండలములోని సింగారం గ్రామానికి చెందిన గుంటుక సత్తయ్య చిన్న కూతురు శ్వేత, వయస్సు. 32 సం. కు తేది 28-ఏప్రిల్- 2022 న కిరేకల్ మండలము లోని మంగలపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ల రవితేజ తో వివాహము జరిగినది. వారికి ఒక కూతురు విద్యాదరి, 4 సం. , ఒక కొడుకు ఆయాన్ష్, 2 సం. సంతానము కలరు. గత కొద్ది రోజుల నుండి శ్వేత భర్త పెరుమాళ్ల రవితేజ త్రాగుడుకు అలవాటు పడి భార్యను మానసికంగా వేదిస్తుండగా ఆమె అతని వేధింపులు తట్టుకోలేక తేది 14-ఏప్రిల్-2026 న నల్లగొండ కు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఎలుకల మందు త్రాగి అపస్మారక స్థితిలో వుండగా ఆమెను చికిత్స గురించి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని పవన్ సాయి హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుచూ తేది 17-ఏప్రిల్-2026 న ఉదయము 11.00 గంటలకు చనిపోయినది. మృతురాలి అన్న గుంటుక శాంతి కుమార్ నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన పిర్యాధు మేరకు మృతురాలి భర్త పెరుమాళ్ల రవితేజ మీద నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ వై.సైదులు కేసు నమోధు చేసారు. బుధవారం నేరస్థుడు పెరుమాళ్ల రవితేజ ను నల్లగొండ ఆర్ . టి.సి బస్ స్టాండ్ వద్ధ పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తీసుకు రావడము జరిగినదదని. అతన్ని కోర్టు కు రిమాండ్ నిమిత్తము పంపించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

## కొండమల్లేపల్లి గ్రామ పారిశుద్ధ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

### పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి డిమాండ్

దేవరకొండ ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):-



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న మూడు నెల జీతాలు వెంటనే విడుదల చేయాలి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు డిసెంబర్ జనవరి ఫిబ్రవరి జీతాలు వెంటనే విడుదల చేసి కార్మికుల ను ఆదుకోవాలని వారికి ఇచ్చే వేతనాలు తక్కువ అని అందులో పెండింగ్లో ఉండటం వల్ల వారి కుటుంబాలు ఖర్చులు కోసం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అమలు చేసి వారిని ఆదుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి మైనుద్దీన్ అలముని మల్లయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రామావత్ సోముల నాయక్ నాయకులు కళ్ళు చరణ్ రెడ్డి కార్మికులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య )



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించబడుతుందని ముక్తాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుబాబు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఏడవ తరగతిలో ప్రధమ ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు దాతలు సందే నరసింహ ఇట్ట మోని నరేందర్ లు సైకిలను అందజేశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ఇటమోని యాదమ్మ, ఏ ఏ పీ సి, వంట సిబ్బంది , మున్సిపల్ సిబ్బందిని దాతలను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## హెల్మెట్ ప్రాముఖ్యతపై మీడియా సభ్యులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




### ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలి జిల్లా ఎస్పి




నల్గొండ టౌన్ ఏప్రిల్ 22(వార్త వేదిక సూర్య)

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మీడియా సభ్యులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయాలు మరియు ప్రాణ నష్టం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.మీడియా సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

ముఖ్యంగా హెల్మెట్ వినియోగం గురించి ప్రజలకు సరైన సమాచారం చేరవేసి, ప్రతి ఒక్కరికి హెల్మెట్ ధరించే అలవాటు ఏర్పడేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు.

అనంతరం, శాంత లక్ష్మి ఫౌండషన్ ఆర్గనైజర్స్ కంబాలపల్లి ఉపేందర్, మన్నెం యాదగిరి గార్ల సహకారంతో రోడ్డు భద్రతను ప్రోత్సహించే భాగంగా జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా మీడియా సభ్యులకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో మరింత చైతన్యం పెంపొందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ రాము,వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య,ఉమెన్స్ పోలిస్ స్టేషన్ సీఐ కరుణాకర్,ఇతర పోలీస్ అధికారులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



## గుర్రంపోడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మృతి, ముగ్గురికి గాయాలు..

### ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 22 (వార్తవేదిక సూర్య)





గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామ శివారులో ఈ రోజు సాయంత్రం సుమారు 04:20 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అలుగుబెల్లి జైపాల్ రెడ్డికి చెందిన టీఎస్ 05 ఫీూ 2277 నెంబర్ గల కియా సెల్టోస్ కారులో మరెడ్డి బాల్ రెడ్డి, మరెడ్డి అలివేలు, మాలె వెంకటమ్మ, మాలె మంజుల కలిసి నల్లగొండలో జరిగిన ఒక కార్యక్రమాన్ని హాజరై దేవరకొండ వైపు వెళ్తుండగా, వద్దిరెడ్డిగూడెం గ్రామ శివారుకు చేరుకునే సరికి, కారు డ్రైవర్ జైపాల్ రెడ్డి కారును అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా నడిపి, వారికి ఎదురుగా మల్లేపల్లి వైపు నుండి గుర్రంపోడు వైపు వస్తున్న టీఎస్ 05 జుఎ 2192 నెంబర్ గల స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు.

ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న నర్సింగ్ ధనుంజయ మరియు నర్సింగ్ మధుబాబు తీవ్ర గాయాల పాలై సంఘటన స్థలంలోనే మరణించారు.

అలాగే కారులో ఉన్న మరెడ్డి బాల్ రెడ్డి కూడా తీవ్ర గాయాల వల్ల మరణించాడు. కారులో ఉన్న మరెడ్డి అలివేలు, మాలె వెంకటమ్మ, మాలె మంజులలకు గాయాలు కాగా, వారికి చికిత్స అందించబడుతోంది.

సంబంధిత ఫిర్యాది దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పరిశీలించి, ఎస్.ఐ వెంకన్న కు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.

## చేనేత పై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు

### మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం



గట్టుప్పల.ఏప్రిల్22.వార్త వేదిక సూర్య:

చేనేత కార్మికుల సహకార సంఘాల పరిశ్రమ పట్ల కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూపడం తగదని చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం విమర్శించారు. బుధవారం ఆయన గట్టుప్పల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేనేత సహకార సంఘాలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరమన్నారు. చేనేత సహకార సంఘాల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వ్యాఖ్యానించారు. ఇటీవల విడుదల చేసిన బడ్జెట్లో చేనేతలకు ఒరిగిందేమిలేద న్నారు. గత ప్రభుత్వం టెస్కో ద్వారా 150 కోట్లు కేటాయించి చేనేత ద్వారా విద్యార్థులకు యూనిఫాం బట్టలకు టెండర్లు ఇచ్చింది, ఇపుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లను రద్దు చేస్తూ ప్రవేటుపరం చేయడాన్ని వ్యతిరేకించారు. టెస్కో ద్వారానే విద్యార్థులకు బట్టలు కొనుగోలు చేయాలని అన్నారు. చేనేత భరోసా పథకం కేవలం అవగాహన సదస్సులకే తప్ప అమలు లేదన్నారు.వడ్డీ మాఫీ, త్రిఫ్ట్ భరోసా, చేనేత పథకాలకు 1000 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్ళుతెరిచి సహకార సంఘాల నుంచి బట్టలు కొనుగోలు చేసి కార్మికుల కు పని కల్పించాలని కోరారు.వృత్తి లో కొనసాగుతున్న కార్మికుల కు జియో ట్యాగ్ వేయాలని ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వన్నీ కోరారు. ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే, ముందు రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పున్న కిషోర్, చిలుకూరి ఆంజయ్య, నారని జగన్,చేరుపల్లి కృష్ణ,నేలాంటి వెంకటేశం,చేరుపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ పార్టీ లక్ష్యం



గట్టుప్పల.ఏప్రిల్22.వార్త వేదిక సూర్య:

ప్రజల సమస్యల పరిష్కరమే సీపీఐ పార్టీ లక్ష్యమని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం గట్టుపల్ మండల కేంద్రంలో ఇంటి ఇంటికి సిపిఐ అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా పలువురిని కలుస్తూ విరాళాలు సేకరించారు. అకాల వర్షాలు వడగండ్ల వానల కారణంగా ధాన్యం తడిసి రైతాంగం ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రాల్లో రైతులు గత నెల రోజులుగా ధాన్యాన్ని పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న అధికారులు ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ విభజన రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు డిలిమిటేషన్ పేరుతో అసెంబ్లీ పార్లమెంటు స్థానాల పెంపు ఆమోదయోగంగా లేనందుని పార్లమెంటులో బిల్లులు వీగిపోయాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ రైతు సంఘం జిల్లా కోశాధికారి కంపే దుర్గయ్య మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్ కందాల ముత్యం శాఖ కార్యదర్శి కారింగ్ శీను నాయకులు రాపోలు సత్తయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు



# మహేశ్వరంలో ఘనంగా మాజీ హోంశాఖ మంత్రి పట్లోళ్ల ఇంద్ర రెడ్డి వర్ధంతి

మహేశ్వరం ఏప్రిల్ 22వార్త వేదిక సూర్య

బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిల అలుపెరుగని కార్యదీక్షపరుడు ఎప్పటికీ మర్చిపోలేని మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ మంత్రులు స్వర్గీయ పట్లోళ్ల,ఇంద్రా రెడ్డి,వర్ధంతి సందర్భంగా మహేశ్వరం లో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అందరూ కలిసి నివాళులర్పించరు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్, కరొళ్ల చంద్రయ్య ముదిరాజ, పోతర్ల అంబయ్య యాదవ్, స్వర్ణ గంటి ఆనందం, ఏం ఏ సమీర్ పిఎసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య,కాడమోని ప్రభాకర్, వార్డ్ సభ్యులు స్వర్ణగంటి సంజీవ వి ఆర్ బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, సున్నం కృష్ణ, ఆవుల కాడి శ్రీశైలం, దుడ్డ కృష్ణ,పోల్కం కృష్ణయ్య, మీదింటి సురేష్, కావలి చంద్రయ్య, కటికల పరమేష్,దయానంద్, తేల్జెరి శ్రీశైలం,కాకి నాగేష్, కటికల శంకర్,తెల్జీరి లక్ష్మయ్య,గాజుల రాజు, వద్ది శీను,పి చంద్రయ్య రేవెల్ల రాజలింగం,టింగిరికారి రవి, పాల్గొన్నారు,

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయ " అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు చేపట్టిన పోలీసులు మోటకొండూరు మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ని ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఆయనతోపాటు బిజెపి నాయకులు చిర్రా రవీందర్, మల్గా అశోక్, నాగరాజు మురళి లను అరెస్టు చేయడం జరిగింది. మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కరిగే చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ పార్టీ వరు స ఓటమి లతో ఫ్రస్టేషన్లో కూరుకుపోయిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు ఏం మాట్లాడుతున్నారో తనకే అర్థం కావట్లేదని అన్నారు. ప్రపంచ నాయకుడు మోదీ దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తూన్నారని అలాంటి నాయకుడిని పట్టుకొని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే సబబు కాదు అన్నారు. టెర్రరిస్టులతో అంటగాగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన దుయ్యబట్టారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీఈవో

వలిగొండ: ఏప్రిల్ 22 (వార్తా వేదిక సూర్య)



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో కృష్ణ మరియు స్థానిక సర్పంచ్ పృథ్వి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మాట్లాడుతూ ధాన్యాన్ని తేమ వచ్చే విధంగా తేలికగా ఉండేటట్లుగా రైతులు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వివిధ పార్టీల నాయకులు మార్కెట్ ఇన్చార్జి వల్లమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వీల్‌చైర్ హ్యాండ్‌బాల్ రన్నరప్ తెలంగాణ

హైదరాబాద్,వార్తవేదిక సూర్య




ఆంధ్రప్రదేశ్ వేదికగా జరిగిన జాతీయ వీల్‌చైర్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రన్నరప్‌గా నిలిచింది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన టోర్నీలో కర్ణాటక చాంపియన్‌గా నిలువగా, తెలంగాణ, మహారాష్ట్ర వరుసగా రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. జాతీయ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన టోర్నీలో తెలంగాణకు చెందిన రమావత్ కోటేశ్వర్ విలువైన ప్లేయర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో మెరుగైన ప్రతిభ కనబరిచిన ప్లేయర్లను సెప్టెంబర్‌లో జరిగే ప్రపంచ చాంపియన్‌షిప్‌నకు ఎంపిక చేయనున్నారు. ముగింపు కార్యక్రమంలో వీల్‌చైర్ హ్యాండ్‌బాల్ జాతీయ కోచ్ ఆనంద్, సహాయక కోచ్ రాహుల్, సాయికృష్ణ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్వహించుకోవాలి

## ప్రజా అశాంతికి గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు :జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య)



నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చట్టాన్ని కాపాడటం పోలీస్ శాఖకు ప్రధాన ప్రాధాన్యతగా ఉందని సమ్మెను ప్రజాస్వామ్యపరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీ , అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు , ఉద్యోగులు , అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా , అలాగే ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా , వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి స్థాయిలో పోలీస్ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్సుల రాకపోకలు , డిపో ప్రాంతాలు , ముఖ్య కూడళ్లు , మరియు బస్టాండ్ పరిసరాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా , ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా , అధికారులపై దాడులకు పాల్పడినా , అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం , వదంతులు వ్యాప్తి చేసిన వారిపైనా పర్యవేక్షణ కొనసాగుతోందని , అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమ్మెలో పాల్గొనే కార్మికులు మరియు ప్రజలు పరస్పర గౌరవం పాటిస్తూ, ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా అల్లర్లు చేసిన, ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై తదుపరి చట్ట పరమైన చర్యల తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఎవరు కూడా ఎలాంటి శాంతి భద్రతల విఘాతం కలగకుండా నిర్వహించుకోవాలని ఎక్కడనైనా శాంతి భద్రతలో వీఘాతం కలిగించేటట్లు చర్యలు చేపడితే వారిపై చర్యలు చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# మహేశ్వరం డిపోలో నిలిచిపోయిన బస్సులు



మహేశ్వరం ఏప్రిల్ 22 వార్త వేదిక సూర్య

మహేశ్వరం ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్లు కండక్టర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎలక్షన్ కు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో మహేశ్వరం ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ జేఏసీ చర్చలు విఫలమయ్యేంతవరకు సమ్మెలు కొనసాగిస్తామని తెలియజేశారు, బస్సు సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది,మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఎక్కువగా డిపోకే పరిమితమయ్యాయి,అధికారుల ఒత్తిడితో కొంతమంది సిబ్బందిని వినియోగించి కేవలం 15 బస్సులను మాత్రమే సర్వీసులోకి పంపించారు,అదేవిధంగా ఉదయం 8 గంటల వరకు మొత్తం 110 సర్వీసులు నడవాల్సి ఉన్నా, ఎక్కువ బస్సులు డిపోలోనే నిలిచిపోయాయి,డిపో వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు, ఇచ్చిన హామీలు అమలుపరిచే వరకు రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ కు మా బాధలు తెలుస్తలేవా ఇప్పటికైనా స్పందించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె విరమించే ప్రసక్తి లేదని రవాణా సేవలు ఎప్పుడు సాధారణ స్థితికి వస్తాయో అప్పటివరకు సమ్మె విరమించమని ఆర్టీసీ నాయకులు ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ తెలియజేశారు.



# మహేశ్వరం టీఎన్జీఓల నూతన కార్యవర్గం ఏకగ్రీవం



మహేశ్వరం ఏప్రిల్ 22 వార్త వేదిక సూర్య

టి ఎన్ జి ఓ ఎస్ మహేశ్వరం తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం మహేశ్వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించగా, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి ముజీబ్,ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి పి. ఈశ్వర్ ఆధ్వర్యంలో, జిల్లా హడ్ హాక్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రంగయ్య, యశ్వంత్‌ల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది.

ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా టీ . శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏం డి . గౌస్, కోశాధికారిగా అమృత వర్షిణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం డి . జావిద్, పి. రాజు, నవీన్, జాయింట్ సెక్రటరీలుగా అఫ్సీమా బేగం, నరేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీరామ్, సుధాకర్, పబ్లిసిటీ సెక్రటరీగా పరమేష్, ఈసీ సభ్యులుగా పద్మ, కవితలను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు రాజు, ఓం ప్రకాష్‌తో పాటు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# అన్నీ గమనిస్తున్నాం..

## మార్కెట్ ఒడిదుడుకుల్ని దగ్గరగా పరిశీలిస్తున్నాం: ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

న్యూయార్క్/ముంబై, ఏప్రిల్ 22: తరలిపోతున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు సహా మార్కెట్‌లో నెలకొన్న స్వల్పకాలిక ఒడిదుడుకులన్నింటినీ దగ్గరగా గమనిస్తున్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. న్యూయార్క్‌లో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రౌండ్-టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విదేశీ మదుపర్లకు దేశీయ మార్కెట్లను మరింతగా చేరువ చేయడానికి, సులభతర వ్యాపార నిర్వహణకు, రెగ్యులేటరీ విధివిధానాల సరళతరం కోసం చేపడుతున్న సంస్కరణల్ని వివరించినట్టు ఓ పత్రికా ప్రకటన విడుదలైంది. కాగా, ఈ సమావేశానికి 100కుపైగా బ్యాంకింగ్, అసెట్ మేనేజ్‌మెంట్, క్యాపిటల్ మేనేజ్‌మెంట్ సంస్థల ప్రతినిధులు, సంస్థాగత మదుపర్లు, వెల్త్ మేనేజర్లు హాజరయ్యారు.

**పీపీఐ బలోపేతానికి..**

ప్రీపెయిడ్ పేమెంట్ సాధనాలు (పీపీఐలు) దీర్ఘకాలిక వృద్ధి కోసం మరింత అనుకూల విధివిధానాల అభివృద్ధికి పలు చర్యలను ఆర్బీఐ బుధవారం ప్రతిపాదించింది. లావాదేవీ భద్రత పెంపు, రిఫండ్స్‌పై నిబంధనల్లో స్పష్టత, సమస్యల పరిష్కారం వేగవంతం వంటి వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. కాగా, డిజిటల్ పేమెంట్స్ ఈ-మ్యాండేట్ విధివిధానాల్లో భాగంగా అప్‌డేటెడ్ రూల్స్‌ను ఆర్బీఐ ప్రకటించింది. రికరింగ్ లావాదేవీకి రూ.15,000 వరకు ఓటీపీ అవసరం లేదన్నది. ఇక బీమా ప్రీమియంలు, మ్యూచువల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్లు, క్రెడిట్ కార్డు చెల్లింపులకు ఈ పరిమితి లక్ష రూపాయలదాకా ఉన్నది.

**రూపాయల్లో విదేశీ వాణిజ్యంపై..**

భారత కరెన్సీ రూపాయల్లో అంతర్జాతీయ లావాదేవీలు జరిగేలా కృషి చేస్తున్నామని ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ టీ రవిశంకర్ స్పష్టం చేశారు. విదేశీ వాణిజ్యం కోసం డాలర్లపై ఆధారపడాల్సిన అవసరాన్ని తగ్గించే దిశగానే వెళుతున్నామని పేర్కొన్నారు. ఇక పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇటీవలికాలంలో రూపాయి విషయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు తాత్కాలికమేనన్నారు. ఇదిలావుంటే 2024-25లో ఎఫ్‌డీఐ కంపెనీల నికర అమ్మకాల వృద్ధి 8.7 శాతంగానే ఉందని ఆర్బీఐ గణాంకాలు చెప్తున్నాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇది 9.4 శాతంగా ఉన్నట్టు గుర్తుచేసింది.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం : సర్పంచ్ మునగపాటి నవీన్

## రెండో వార్డ్ లో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

మహేశ్వరం ఏప్రిల్ 22 వార్తవేదిక సూర్య



మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో 2వ వార్డు కాకి జంగయ్య ఇంటి నుంచి బహదూర్గూడెం సుధాకర్ ఇంటి వరకు 20.00 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంబించరు,. తదనంతరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డు పనులు, డ్రైనేజీ పనులను విడతల వారీగా పూర్తి చేస్తున్నామని,అదేవిధముగా గ్రామములో వేసవి కాలములో ఎక్కడ కూడా త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలు తీసుకొని ప్రతి వార్డులో నూతన మోటార్ పంప్ సెట్స్ బిగించడము జరిగిందని తెలుపుతూ ,గ్రామములోని ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా తగిన మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపినారు. అదేవిధముగా స్థానిక శాసన సభ్యురాలు మాజీ రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు సబితా ఇంద్ర రెడ్డి, సహకారముతో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ది పరుచుటకు చర్యలు తీసుకుంటానని తెలిపినారు .ఇట్టి కార్యక్రమంలో.. సర్పంచ్ మునగపాటి నవీన్ ఉప సర్పంచ్ జోరల రమేష్, కరొళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్,స్వర్ణ గంటి ఆనందం, పోతర్ల సుదర్శన్ యాదవ్, ఎం ఏ .సమీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జావిద్ అల్లే బిక్షపతి పిఎసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య కడెమోని ప్రభాకర్ వార్డు సభ్యులు టింగిరికారి బేబీ,పోల్కం సునీత,ఆవుల కాడికి కిష్టమ్మ,స్వర్ణ గంటి సంజీవ,ఆజం,కాడెమోని స్వాతి , శాలిని, సన్నీ కాకి పరమేష్, దిదేల శ్రీశైలం, ఆకుల వీధి బాబు,సున్నం స్వప్న ,రూపేష్, రేవెల్ల చంద్రమౌళి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్, ఆశన్న గారి బాలయ్య, పోల్కం కిష్టయ్య,మీదింటి యాదగిరి,దుడ్డ కృష్ణ, జెల్ల బిక్షపతి, పోల్కం మహేందర్,ఆవుల కాడి శ్రీశైలం,సున్నం కృష్ణ, తెల్జీరి లక్ష్మయ్య, మిద్దింటి సురేష్, తెల్జిరి శ్రీశైలం,కాకి నాగేష్, ఏపూరి యాదయ్య, దయానంద్, గాజుల రాజు, మహేష్ బాబు, జోరల శ్రీశైలం,కటికల శంకర్,ఆవుల కాడి మహేందర్,ఆకుల నరేష్,రోహిత్ గౌడ్,రాఘవేందర్ చారి,మోతే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**వలిగొండ: ఏప్రిల్ 22 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన ఒర్సు పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజల రమేష్ సహకారంతో ఏర్పాటు చేసిన 75 కేజీల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రం కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి గుంజ నరసింహ, నాయకులు పల్లపు దుర్గయ్య, పల్లపు రవి, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల యూనియన్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):** పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తాపీ కార్మిక యూనియన్ తరుపున ఎటువంటి రేట్ల బుక్కులు ముద్రించలేదు. ఇది కేవలం నకిలీ యూనియన్ వారు అనగా పబ్బాల శ్రీరాములు, పబ్బాల ఉప్పలయ్య, నాగపూరి శ్రీను, పబ్బాల రాజు, కంబాల జాహంగీర్ మరియు మరి కొంతమంది వ్యక్తులు తేదీ 15-04-2026 రోజున మా యూనియన్ పై అసత్య ఆరోపణలు మరియు ప్రచారాలు చేసుకుంటూ రేట్ల బుక్కులు కొట్టినామని సోషల్ మీడియాలో పెట్టిన విషయం పై మా యూనియన్ తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. అట్టి విషయంపై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు, కేసు పెట్టడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక యూనియన్ లో ఉన్న సభ్యులు, పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు అట్టిరేట్ల బుక్కులపై ఎటువంటి ఆందోళన చెందవద్దని అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులము అందరికీ తెలియజేస్తున్నాము అని అన్నారు. అట్టి దొంగ బుక్కులకు మా యూనియన్ కు ఎలాంటి సంబంధం లేదు. ఇలాంటివి మరాల పునరావృతం అయితే పైన చూపిన వ్యక్తులపై చట్టపరమైన తీవ్ర పరిణా మాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శెట్టి గోపాల్, అధ్యక్షులు ఆకుల రవి, ఉపాధ్యక్షులు పల్లెపాటి మాధవులు, ప్రధాన కార్యదర్శి కొనపాలక విఠల్, సహ కార్యదర్శి పబ్బాల చంద్రయ్య, కోశాదికారి దూశెట్టి గోపాల్, కార్యవర్గ సభ్యులు, జక్కుల చంద్రయ్య, మాటూరి సోమేష్, బండి అశోక్, శెట్టి వెంకటేష్, పేరబోయిన యాదగిరి, పిన్నం సీతయ్య, సుక్కల బిక్షపతి, గడ్డమీది వెంకటేష్, కొమ్మగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లల భవిష్యత్తు సురక్షితం

▸ సర్పంచ్ బాలరాజు



**మోటకొండూరు,ఏప్రిల్ 22(వార్త వేదిక సూర్య):** మోటకొండూర్ మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో బుధవారం "బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలోని వీధివీధినా ప్రదర్శన నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక అభివృద్ధిలో విద్య కీలకమని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. సర్కారు బడిలో అందే ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ మరియు మధ్యాహ్న భోజన పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో ఉపయోగకరం



**మోత్కూరు, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య):** సంపూర్ణ ఆరోగ్యానికి మానసిక యోగ ఎంతో ఉత్తమమైన మార్గమని ఈషా ఫౌండేషన్ ప్రతినిధి, అడ్డగూడూరు ఎంపీడీవో పి శంకరయ్య అన్నారు. బుధవారం మోత్కూరులో సద్గురు ఈషా ఫౌండేషన్, రెడ్ క్రాస్ జిల్లా , మండల శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ అవగాహన కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ యోగ ధ్యానం ద్వారా సద్గురు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమం దికి ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వాలంటీర్లతో ఈషా ఫౌండేషన్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా యోగ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఇన్నర్ ఇంజనీరింగ్ వంటి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత వికాసాన్ని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈషా వాలంటర్లు డి స్రవంతి, నరేష్, శివ,నవీన్,శృతి,గోపి సింగ్ స్వాతి, రెడ్ క్రాస్ మండలం అధ్యక్షులు సత్యనాథ్, ఉపాధ్యక్షులు ముప్పా వెంకట్ రెడ్డి, కోశాధికారి బుస్స రవి, జిల్లా డైరెక్టర్లు ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, చేపూరి అనిల్, ప్రసాద్, బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి

▸ ఈ - కేవైసీని ఎత్తివేయాలి

▸ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్



**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :** ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి కార్మికులను దూరం చేసే ఈ కేవైసీని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి వారు సూచించినారు.

బుధవారం మోటకొండూర్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిస్తున్న కూలీలకు రోజు కూలీ ఎంతనో కూడా తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, రోజు కూలీ ఎంతనో తెలియజేసే పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా వారం వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను అడిగినప్పుడు 150 నుంచి 200 రూపాయలు ఇస్తున్నారని చెప్తున్నారని మరి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలన్నా ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ - కేవైసీ వల్ల చాలామంది కూలీలు ఉపాధికి దూరమవుతున్నారనీ వెంటనే ఉపాధి హామీ ఈ- కేవైసీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా కూలీలకు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కల్లుగీత కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ మోటకొండూరు మండలం సాగునీరు వసతి లేక వ్యవసాయం లేక చాలామంది వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడం లేదని ప్రభుత్వము కనీసం ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి అందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీని కూడా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొల్లూరు ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్ ఏ. మంగ , మేటు హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లూరి శ్రీహరి, సుధాకర్, రమేష్, నాగరాజ్, గాదుల శ్రీను, సత్యలక్ష్మి, జ్యోతి, అశ్విని, గణేష్ పద్మ, రజిని, సరిత, దివ్య, మల్లేష్ జహంగీర్, మల్లయ్య, నరసింహులు, బాల నరసింహ, మానస, లక్ష్మి, అఖిల, భాగ్యలక్ష్మి బాలమణి, లింగమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల వేద పండితుల సమక్షంలో శేషాచార్యులు, సరబోజు వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో హనుమాన్ మాల దీక్ష

▸ సుద్దాలలో భక్తి సందడి ఘనంగా హనుమాన్ మాల దీక్షలు కషాయం జెండాలతో ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోతోంది



**గుండాల వార్తవేదిక సూర్య బుధవారం ఏప్రిల్ 22 :** సుద్దాల గ్రామంలో భక్తి భావనలతో నిండిన వాతావరణంలో శ్రీ ఆంజనేయ స్వామి పూజలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య 21 రోజుల దీక్ష పూజ కార్యక్రమం విశేషంగా కొనసాగుతోంది. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగంగా సుమారు 30 మంది భక్తులు హనుమాన్ మాల ధరించి నియమ నిష్ఠలతో దీక్ష స్వీకరించడం విశేషం. మరికొద్ది రోజుల్లో మరిన్ని భక్తులు కూడా ఈ మాలలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఇటువంటి దీక్షలు స్వీకరించి క్రమశిక్షణతో ఆచరించడం అరుదుగా కనిపిస్తున్న తరుణంలో, ఈ బృందం చూపుతున్న ఆధ్యాత్మిక నిబద్ధత ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. 21 రోజుల పాటు కఠిన నియమాలు పాటిస్తూ స్వామివారి సేవలో నిమగ్నమవడం ద్వారా భక్తుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక స్థిరత్వం, సానుకూల దృక్పథం పెంపొందుతాయని పెద్దలు పేర్కొంటున్నారు. ఈ దీక్ష ద్వారా భక్తులు ఎన్నో ఆటంకాలు ఎదురైనా తమ సంకల్పాన్ని నిలబెట్టుకోవడం ద్వారా జీవితంలో వచ్చే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని పొందుతారు. యువతలో భక్తి భావన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ ఆంజనేయ స్వామివారి అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నారు. ఈ పవిత్ర యజ్ఞం విజయవంతంగా కొనసాగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్, ఉప సర్పంచ్ కాసం నాగేష్, ఆలయ కమిటీ చైర్మన్ బత్తిని మహేష్ గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

▸ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఆర్టీసీ కార్మికులు చేస్తున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా యాదగిరిగుట్ట డిపో వద్ద కార్మికుల సమ్మెకు సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రజాసేవలో భాగంగా బలోపేతం చేయాలని, కార్మికుల న్యాయమైన హక్కులను తక్షణమే అమలు చేయాలని, కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని అన్నారు. ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికుల సంక్షేమాన్ని పరిరక్షించాలి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేసి, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న పే స్కేల్, పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, యూనియన్ లను పునరుద్ధరించాలని, ప్రైవేట్ బస్సులను రద్దు చేయాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లేం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, కొల్లూరి రాజయ్య, పెరబోయిన మహేందర్, గోరేటి రాములు, కల్లేపల్లి మహేందర్, పెరబోయిన బంగారి, సామల భాస్కర్, ఆర్టీసీ జేఏసీ నాయకులు మంగ, ప్రభాకర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే దిష్టి బొమ్మ దహనం




**కోరుట్ల, ఏప్రిల్ 22:.(వార్త వేదిక సూర్య ):** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని తీవ్రవాది అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే దిష్టి బొమ్మ దహనం చేసిన కోరుట్ల భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ. పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే వయసు ఎక్కువ కావడం తో మతి భ్రమించి నోటికి ఏదీ వస్తే అది మాట్లాడం సరికాదు కాంగ్రెస్ పార్టీ జాతీయ ముఖ్య నాయకులు కార్గే నీ ఒక మంచి హాస్పిటల్ లో చూయించి ఏఐసీసీ పదవి నుండి తొలగించి ఇకనైనా భారతీయ జనతా పార్టీ గురించి కానీ నాయకులు గురించి గాని నోటికొచ్చింది మాట్లాడితే కాంగ్రెస్ నాయకుల ఇళ్ళముందు వల్ల దిష్టి బొమ్మలను ఇలాగే దహనం చేస్తామని హెచ్చరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్స్ కాలాల రాధ సాయిచంద్, సోరుపాక రమాదేవి రమేష్, గుగ్లావత్ శ్రీకాంత్ తిరుమాల వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్,గిన్నెల శ్రీకాంత్, మాడవేణి నరేష్, పోతూగంటి శ్రీనివాస్, నేమురి విజేయ్,సాడిగే మహేష్, రాదారపు సత్యనారాయణ మ్యాకల గణేష్, ఇర్నాల స్వామి, మామిడి మలేష్, బాల్క ప్రేమ్ కుమార్, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నాయకులు తుక్కారం గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు పంచారి విజేయ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి రాజు, మరియు మండల ఉంద్ర విజేయ్ బోలిశెట్టి రాజేందర్ మండల కార్యవర్గం పట్టణ బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబేద్కర్ సర్కిల్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయాలి

▸ కమిషనర్ వి.శ్యాం సుందర్ ను కోరిన సామాజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు




**తొర్రూరు/ఏప్రిల్ 22(వార్త వేదిక సూర్య):** తొర్రూరు పట్టణంలో ఉపాధి రీత్యా,నెల్లికుదురు మండలం లోని ప్రజలు తొర్రూరు దంతాలపల్లి మండల ప్రజలు మహబూబాబాద్ ఖమ్మం వరంగల్ సూర్యాపేట వెళ్ళు ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రజలు అంబేద్కర్ సెంటర్ వద్ద ఉంటారు ఈ వేసవికాలం లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటారు కావున అందులో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం సామాన్య ప్రయాణికుల దాహం తీర్చడానికి తొర్రూరు పురపాలక సంఘము ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలనీ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన సామాజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు. అంబేద్కర్ సెంటర్లో కూడా త్వరలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని కమిషనర్ విశాల దృక్పథంతో మంగళపల్లి నాగరాజు కు హామీ ఇచ్చారనీ సామాజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



**మోత్కూరు, ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య);** కెసిఆర్ సమాధి మీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడం కాదు.. ముఖ్యమంత్రి రేవంత్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మీ గుండె మీద గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అసత్య ప్రసారాలు చేసిన నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పరిపాలన ఎంత దిగజారిందో ఇటీవల జగిత్యాలలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటేనే తెలిసిపోయిందన్నారు. రైతు భరోసా విషయంలో వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ఇచ్చే డబ్బులు చిల్లర ఖర్చులు ఇచ్చినట్టుగా గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన మీద పట్టు లేక తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే రానున్న రోజుల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

## ఆర్టీసీ సమ్మెను విరమింపజేయాలి



**మోత్కూరు, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట ప్రభుత్వం వెంటనే నెరవేర్చి సమ్మెను విరమింపజేయాలని భాజపా పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి తమ మేనిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో పాటు ఎలక్ట్రికల్ అద్దె బస్సులు ఆర్టీసీ పరిధిలోకి తీసుకువస్తామని చెప్పిందన్నారు ఆ ఎన్నికల మేనిఫెస్టోలో మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు ఆర్టీసీ కార్మికులను మోసం చేయడం తగదన్నారు ఆర్టీసీ కార్మికులు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారికి చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం వారి న్యాయమైన ప్రధానమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలన్నారు. ఈ సమ్మె సామాన్య ప్రజల జీవితాలపై పడుతుందని తక్షణమే సమ్మెను విరవింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సోమయ్య కోరారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 327
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
గురువారం,
ఏప్రిల్ 23, 2026

# మినీ ట్యాంక్ బండ్‌పై ఆటో బోల్తా

▸▸ ఇద్దరికీ గాయాలు



**మోత్కూరు, ఏప్రిల్ 22 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్‌పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం, అడ్డగూడూరు మండలం అజింపేట గ్రామానికి చెందిన ఆటో ఆజింపేట నుంచి ప్రయాణికులను తీసుకొని మోత్కూరు వైపు వస్తుండగా మినీ ట్యాంక్ బండ్ రోడ్ డ్యామేజ్ కావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అడ్డగూడూరు మండలం అజింపేట గ్రామానికి చెందిన తల్లి, కొడుకు తరాల మమత, ఆమె కుమారుడు శివమణి (06) గాయపడ్డారు. గాయపడిన వారు మోత్కూరు మీదుగా గుండాల మండలం పెద్దపడిశాలకు గ్రామానికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిసింది. .ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం నలుగురు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.గాయపడిన వారిని స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ లో మోత్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టైలరింగ్ శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు



**మోత్కూరు, ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య):** గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రగతి టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో సేర్ప్ సహకారంతో, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కటింగ్ స్కిల్స్ ఫర్ స్కూల్ యూనిఫార్మ్స్ పేరుతో నాలుగు రోజులపాటు ఉచిత టైలరింగ్ శిక్షణ నిర్వహించారు. మోత్కూరు, ఆత్మకూరు( ఎం) గుండాల, అడ్డగూడూరు మండలాలకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు నాలుగురోజులుగా శిక్షణ బుధవారంతో పూర్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కే.జంగారెడ్డి.ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరానికి అవసరమైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ నాణ్యతతో విద్యార్థులకు సరిపడే విధంగా అందజేయాలని కోరారు ఈ శిక్షణ మహిళలకు ఆదాయ వనరులు పెంచే అవకాశాలుగా మారుతుందని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవీందర్, ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ,మోత్కూరు ఏపీఎం పక్కీరయ్య, ట్రైనింగ్ సెంటర్ అధికారి లొడంగి లక్ష్మీనారాయణతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, మున్సిపల్ కమీషనర్ కె సతీష్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని వారు సందర్శించి వంటగదిని పరిశీలించారు అనంతరం బియ్యాన్ని నిత్యవసర సరుకులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజన సదుపాయాల గూరించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ లో ఏం కావాలనుకుంటున్నారు, మీ ఆశయం ఏమిటి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ యాదమ్మ, ఉపాధ్యాయులు సుజాత, పద్మ,వసుంధర ,ఉమా, లక్ష్మీబాయి,అనిత,మౌనిక , ప్రియాంక,చైతన్య పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు విధిగా పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలి




**మోత్కూరు, ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య);** పిల్లలను తల్లిదండ్రులు విధిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అంగన్వాడి టీచర్ బి సువర్ణ కోరారు. గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని మునిసిపాలిటీ కేంద్రంలోని కొండాపురం గ్రామంలో అంగన్వాడీ పిల్లలకు ఆటలు పాటలు ఏబిసిడిలపై అవగాహన కల్పించారు. ప్రైవేట్ పాఠశాలల కంటే అంగన్వాడీ కేంద్రాలల్లో కూడా అన్ని వసతులు కల్పించి పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తల్లిదండ్రులకు తెలిపారు. 05 సంవత్సరాలలోపు విధిగా తల్లిదండ్రులు తమపిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ఎం కళమ్మ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నామినేషన్లు దాఖలు చేస్తున్న మున్సిపల్ కో-ఆప్షన్ అభ్యర్థులు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య) :** మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ పదవికి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అందరి దృష్టి ఆ పదవుల వైపు మళ్లింది. ఇంతకాలం నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో మున్సిపాలిటీలో నలుగురికి అవకాశం లభించనుంది. మున్సిపాలిటీల్లో కొత్త పాలకవర్గాలు కొలువు దీరడంతో కో-ఆప్షన్ పదవులపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని, ఎన్నికల సమయంలో కష్టపడిన సీనియర్ నేతలు, ముస్లిం మైనారిటీలకు కో-ఆప్షన్ పదవులు ఇస్తామని అధికార,విపక్ష పార్టీలు సైతం బుజ్జగింపులు చేశాయి. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో గెలుపు కోసం కష్టపడిన పార్టీ నాయకులను గుర్తించి,నలుగురి పేర్లు ఖరారు చేసారు. గౌలికర్ అరుణ, ఎండి రహిమా, బండి జంగమ్మ, షైక్ ఉస్మాన్ షరీఫ్ లు రేసులో ఉన్నారు.

# చేనేత సహకార సంఘంలో కొత్త సభ్యత్వం ఇవ్వాలి



**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య )** జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి పోచంపల్లి చేనేత సహకార సంఘంలో కొత్త సభ్యత్వం ఇవ్వాలని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పద్మశాలి చేనేత కార్మిక సంఘం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులందరికీ కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న చేనేత సహకార సంఘం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు . గత 40 ఏళ్ల నుండి కార్మికులకు సంఘంలో సభ్యత్వాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి శంకర్ , నాయకులు మంగళపల్లి శ్రీహరి , కూరపాటి భాస్కర్ ,జోగు శ్రీనివాస్, గోలి యాదగిరి, బోడ దయానంద్ ,కర్నాటి అంజమ్మ, గుండు రాజమణి, వ లం దాస్ ప్రవీణ్ ,వేముల పాండు, ఆనంద్, భోగ నరసింహ, కల్వకుంట రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు రేషన్ కార్డుల రద్దు చేయడం అన్యాయం



**మోత్కూరు ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య ):** ఇటీవల మోత్కూరు మున్సిపల్ జరిగిన ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదన్న అనుమానంతో పేద ప్రజల పెన్షన్లు,రేషన్ కార్డులు రద్దు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని బారాస నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం ఈ మేరకు తహశీల్దార్ జ్యోతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బారాప నాయకులు విలేకరులతో కాంగ్రెస్ నాయకులు విధానాలు ప్రభుత్వ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేయడం వారి రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కును కించపరిచే విధంగా సంక్షేమ పథకాల నిలిపివేత అన్యాయమని పేర్కొన్నారు.పెన్షన్లు,రేషన్ కార్డులు వంటి ప్రాథమిక సౌకర్యాలు రాజకీయాలకు అతీతంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. నిర్దిష్ట ఆధారాలు లేకుండా ప్రజలపై అనుమానాలు వ్యక్తం చేసి,వారి జీవనోపాధిని దెబ్బతీయడం సరైంది కాదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రద్దు చేసిన పెన్షన్లు,రేషన్ కార్డులను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.లేనియెడల బారాస ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బారాస పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి చిప్పలపల్లి మహేందర్ నాథ్,పదో వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్, డివిఎంసి సభ్యులు దాసరి తిరుమలేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, బారాసమండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, స్థానిక నాయకులు కూరెళ్ళ పరమేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,నల్ల ప్రభాకర్, అన్నందాసు విద్యాసాగర్,దాసరి నరేష్,కూరెళ్ళ రమేష్, రుద్రవెల్లి గణేష్, యశ్వంత్, నల్ల మల్లయ్య, జటంగి అశోక్,చిరబోయిన రాములు,నల్ల మధు,ఏనుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె ఎఫెక్ట్

▸▸ నిర్మానుషంగా మారిన ఆర్టీసీ బస్టాండ్



**మోత్కూరు, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):** ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అర్ధరాత్రి నుంచి చేపట్టిన ఆర్టీసీ సమ్మె మోత్కూర్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మానుషంగా బుధవారం దర్శనమిచ్చింది ఈ బస్టాండ్ గుండా మహబూబాబాద్ , తొర్రూరు, సూర్యాపేట, జనగామ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ 2 నల్లగొండ డిపోల చెందిన వివిధ బస్సులలో ప్రతిరోజు వందలాది ప్రజలు అనేక ప్రాంతాలకు వెళ్తుంటారు.ఈ సమ్మె కారణంగా బస్టాండ్ రావాల్సిన ఆర్టీసీ బస్సులు పూర్తిగా బంద్ కాగా ఆర్టీసీలో ప్రైవేట్ నడిపిస్తున్న బస్సులు ఎలక్ట్రిక్ బస్సులు కొంతమేర ( 20%) నడిచాయి. ఈ సమ్మె కారణంగా వివిధ ప్రాంతాలకు వెళ్లవల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## టిఆర్ ఎస్ సర్పంచ్‌ని పరామర్శించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22 (వార్త వేదిక సూర్య) :** బాహుపేట గ్రామ సర్పంచ్ కాడే మహేందర్ తండ్రి కాడే లక్ష్మయ్య మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొన్నారు.

# చేనేత ఉపాధిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు మానుకోవాలి


▸▸ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు



**మోత్కూరు, ఏప్రిల్ 22 ( వార్త వేదిక సూర్య ):** చేనేత పొట్టకొట్టే ఈ టెండర్ విధానాన్ని రద్దుచేసి,గురుకుల విద్యాసంస్థలతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలకు చేనేత వస్త్రాలను తెలంగాణ స్టేట్ హైండ్లుమ్ వీవర్స్ సోసైటీ లిమిటెడ్ (టెస్కో) ద్వారానే కొనుగోలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించడం చేనేతకు జీవం పోయడమేనని ఈ తీర్పును హర్షిస్తున్నామని,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటికే చేనేత రంగం సంక్షోభంతో ఆత్మహత్యల ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాల్సిన రాష్ట ప్రభుత్వం,ఈ టెండర్ ద్వారా చేనేత ఉపాధి దెబ్బతీసే చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.ప్రభుత్వశాఖలు, సంస్థలకు, ఆసుపత్రులకు టెస్కో ద్వారా, అర్హత కల్గిన ఇతర చేనేత సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని జీవో స్పష్టంగా ఉందని పేర్కొందన్నారు. టెస్కో సరఫరా చేయలేమని అధికారిక ధ్రువీకరణ ఇచ్చిన తర్వాతనే ఇతర మార్గాల్లో కొనుగోలు చేయవచ్చని కోర్టు పేర్కొందని తెలిపారు.ఈ టెండర్ విధానాన్ని రద్దు చేస్తూ టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలనే హైకోర్టు తీర్పు చేనేతకు పోస్తుందన్నారు చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే ఈ తీర్పును హర్షిస్తున్నామని ,ప్రభుత్వం కూడా చేనేత కార్మికుల ఉపాధికి నష్టం కల్గించే విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం మండల నాయకులు జెల్లా నాందేవ్,వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు బడిని కాపాడుకుందాం!

▸▸ మోటకొండూరు బడిబాట - పాల్గొన్న సర్పంచ్, ఎంఈఓ




**మోటకొండూరు, ఏప్రిల్ 22(వార్త వేధిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో మోటకొండూరు పాఠశాల అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.మన ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు డిజిటల్ తరగతులు, సైన్స్ ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వంగాల నిఖిత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు జూకంటి మధు, బుగ్గ నాగరాజు, ఆలేటి నాగరాజు పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు కె. రాజగోపాల్, ఎన్. సుధారాణి, సిహెచ్. శ్రావణ్ కుమార్, ఎన్. మల్లేశం, కె. రమేష్, బి. శ్రీలత, రమాదేవి, గిరిజ తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి విద్యా అవగాహన కల్పించారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**